క్లుప్తంగా

పోస్టర్లు ఆవిష్కరణ

ఖమ్మంమయూరిసెంటర్: బీసీ ఆజాది ఫెడరేషన్ పోస్టర్లను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర శనివారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. బీసీల న్యాయమైన హక్కుల సాధనకు 'మేమెంతో మాకంత'అనే నినాదంతో త్వరలో పల్లెబాట కార్యక్రమం చేపట్టనుందని ఫెడరేషన్ బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరిశెటి వినోద్, సిద్ధార్థ్, నరేష్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ఖమ్మం అర్బన్: నగరంలోని మమత రోడ్డులోని పువ్వాడనగర్ రోడ్డు–5లో విద్యుత్ శాఖ డీఈ రామారావు ఆధ్వర్యాన 100 కేవీఏ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు ఏడీఏ యాదగిరి, ఏఈ లక్ష్మణ్‌రావులు తెలిపారు. వేసవిలో విద్యుత్ అంతరాయాలు లేకుండా ఉండేందుకు దీన్ని ఏర్పాటు చేశామన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన బొలెరో..

తిరుమలాయపాలెం: బొలెరో వాహనం ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసుల కథనం ప్రకారం తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన కూరపాటి రవితేజ శనివారం తన మోటార్ సైకిల్‌పై ఖమ్మం వైపు వెళ్తున్నాడు. ఈక్రమంలో ఖమ్మం నుంచి బంగ్లా వైపు వెళ్తున్న బొలేరో వాహనం మండలకేంద్రం సమీపాన ఉన్న కొక్కిరేణి స్టేజీ వద్ద ఢీ కొట్టగా.. రవితేజకు తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు.

బాలుడికి తీవ్ర గాయాలు

కూసుమంచి: మండలంలోని గట్టుసింగారం గ్రామంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన రుత్విక్ (7) అనే బాలుడు గ్రామంలో రహదారి దాటుతుండగా వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. దీంతో బాలుడికి తీవ్రగాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు.

నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం లీగల్: మాదిగ న్యాయవాదుల జాతి అభివృద్ధి, సమన్వయ సమస్యల పరిష్కార నిమిత్తం ఖమ్మం పట్టణంలోని ఓ హోటల్లో మాదిగ న్యాయవాదులు కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా తేళ్లూరి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కొల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా చెరుకూరి ముక్తేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా కందుకూరి ప్రసాద్, సభ్యుడిగా గోపీ, గౌరవ సలహాదారులుగా బొమ్మెర రామ్మూర్తి, బీవీ రాఘవులు, బొడ్డు రాఘవులు ఎన్నికయ్యారు. ఈ కమిటీ మాదిగ న్యాయవాదుల సమస్యలే పరిష్కారంగా పనిచేస్తుందని అన్నారు.

కార్పెంటర్ల సంక్షేమం కోసమే 'టెసా'

ఖమ్మంమయూరిసెంటర్: చెక్కలతో అందమైన ఆకృతులు, వస్తువులు తయారు చేసే కార్పెంటర్ల సంక్షేమం కోసం ఆలోచించే సంస్థ టెసా అని సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వై.జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మంలో టెసా సలామ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థ అభివృద్ధిలో కార్పెంటర్ల ఆదరణ ఉన్నందున కార్పెంటర్లకు సలాం చెప్పేందుకు ప్రతీ జిల్లాలో కార్పెంటర్లతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస ప్లేవుడ్స్ ఎండీ శ్రీనివాసరెడ్డి, సంస్థ ఏరియా సేల్స్ మేనేజర్ డి.నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం..

ఖమ్మం సహకారనగర్: పాఠశాల విద్యాశాఖ మినిస్టీరియల్ ఫోరం రాష్ట్ర శాఖలో జిల్లాకు స్థానం లభించడం పట్ల శనివారం డీఈఓ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ల శ్రీనివాసరావులు మాట్లాడుతూ.. విద్యాశాఖ ఫోరం రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న ఎం.దేవేంద్రకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆర్.అశోక్, ఈసీ మెంబర్‌గా జిలానిలు ఎన్నిక కావడంతో వారిని ఘనంగా సన్మానించామన్నారు. టీఎన్జీవోస్ నాయకులు జెడ్ ఎస్ జైపాల్, విజయ్‌కుమార్, కోశాధికారి వెంకన్న, కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, శ్రీధర్‌బాబు, యాకూబ్ పాషా, ఏపీఓ శ్రీనివాసరావు, ఏఎస్ఓ కిశోర్, భాను, స్వర్ణలత, శ్రీదేవి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న కంటి వైద్యులు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో సీపీఎం టూటౌన్ కమిటీ, బీవీకే ఆధ్వర్యాన శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజల కోసం ప్రతీ నెల వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వైద్యులు బీపీ, షుగర్, చెవి, గొంతు, కంటి పరీక్షలు చేసి మందులు అందించారు. వైద్యులు ప్రదీప్, టి.దుష్యంత్‌రావు, జి.శ్రీనివాస్, అఖిల, రష్మీ దుర్గా, సి.భారవి, రంజిత్, పి.సుబ్బారావు, జి.రాజేష్, నాయకులు వై.శ్రీనివాసరావు, సుబ్బారావు, బోడపట్ల సుదర్శన్, పి.ఝాన్సీ, జాగర్లమూడి ప్రసాద్ పాల్గొన్నారు.

చెడు వ్యసనాలను దరిచేరనివ్వొద్దు



అవగాహన కల్పిస్తున్న సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై సాయికుమార్

కామేపల్లి: విద్యార్థులు, యువత చెడు వ్యసనాలను దరిచేరనివ్వొద్దని, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలని సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై సాయికుమార్ అన్నారు. శనివారం మండలంలోని కొమ్మినేపల్లి హైస్కూల్ విద్యార్థులకు మత్తు పదార్థాలు, నూతన చట్టాలు, ఆత్మహత్యలు, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని, గంజాయి, మత్తు పదార్థాల నివారణపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతీ విద్యార్థి చదువుతో పాటు సైబర్ నేరాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చర్యలు

కామేపల్లి: జాతర ఉత్సవాల్లో అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తిరుపతిరెడ్డి హెచ్చరించారు. పండితాపురం గ్రామంలోని శ్రీ పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి కల్యాణ జాతర ఉత్సవాల కమిటీ సభ్యులకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పండితాపురం గ్రామంపై ప్రత్యేకంగా పోలీసుల నిఘా ఏర్పాటు చేశామని,గ్రామంలో ఘర్షణలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతర ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు,వసతులు కల్పించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయికుమార్, జాతర ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పువ్వాడకు కృతజ్ఞత



పువ్వాడకు పుష్పగుచ్ఛం అందిస్తున్న గ్రామస్తులు

ఖమ్మంమయూరిసెంటర్: మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఖమ్మం రూరల్ మండలం పడమటితండా, జాన్‌బాద్‌తండా గ్రామస్తులు శనివారం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే మూడవ లైన్ నిర్మాణ పనుల్లో భూమి కోల్పోయిన వారికి సుమారు రూ.2 కోట్ల పరిహారం 30మందికి ఇప్పించినందుకు ఆయనకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. పువ్వాడను కలిసిన వారిలో జర్పుల రాంబాబు, మాజీ సర్పంచ్ సీతారాములు, మాలోత్ శంకర్, బత్తుల వెంకటేశ్వర్లు, షేక్ నూష తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన త్వరగా పూర్తి చేయాలి

నేలకొండపల్లి: క్రమబద్ధీకరణ కోసం చేసుకున్న దరఖాస్తుల పరిశీలన త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. స్థానిక తహసీల్ కార్యాలయంలో శనివారం రెవెన్యూ, పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని నేలకొండపల్లి, కొత్తకొత్తూరు గ్రామాలలో దాదాపు 1300 దరఖాస్తులు అందాయని రెవెన్యూ అధికారులు వివరించగా.. త్వరగా క్లియర్ చేయాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జె.మానిక్‌రావ్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఆలస్యం మధుసూదన్‌రావు, బి.రవి, మండల పంచాయతీ అధికారి శివ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారం సరికాదు..

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం రీజియన్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న హైర్ బస్ డ్రైవర్ల ఎంపిక విషయంలో కొందరు చేస్తున్న ప్రచారం అవాస్తమని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హైర్ బస్ డ్రైవర్స్– ఆధార్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు తోట రామాంజనేయులు అన్నారు. డ్రైవర్ల నియామకాల్లో హైర్ బస్సు ఓనర్ల పాత్ర ఏమీ లేదని, హైర్ బస్ డ్రైవర్లుగా చెప్పుకునే కొందరు తప్పుడు సమాచారాన్ని అందించినట్లు తెలిసిందన్నారు. తప్పుదోవ పట్టించేందుకు ఇటువంటివి సృష్టిస్తున్నారని, ఇకమీదట అటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకుంటామన్నారు.

న్యాయవాదుల చర్చా గోష్టి..



మాట్లాడుతున్న న్యాయవాది దిలీప్

ఖమ్మం లీగల్ : పట్టణంలోని ఓ హోటల్‌లో 35బీఎన్ఎస్ఎస్ (41ఏ సీఆర్‌పీసీ) సెక్షన్ సవరణ కోరుతూ సహస్ వెల్ఫేర్ లీగల్ కమిటీ నిర్వాహకుడు తాళ్లూరి దిలీప్ చౌదరి అధ్యక్షతన న్యాయవాదులతో చర్చా గోష్టి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దిలీప్ చౌదరి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 35బీఎన్ఎస్ఎస్ (41ఏ సీఆర్‌పీసీ) సెక్షన్‌ను సవరణ చేయాలని గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులకు మెమోరాండం అందించామన్నారు. అనంతరం న్యాయవాద జేఏసీ చైర్మన్, నాయకుడు బిచ్చల తిరుమల్‌రావు మాట్లాడుతూ.. మహిళా వ్యతిరేకత నేరాలు, మోసపూరిత నేరాలు, కల్తీ ఆహార నేరాలు, ప్రజలపై దాడి, కమ్యూనల్ నేరాలపై అరెస్టు చేసి రిమాండ్ చేయాలని నాలుగు ప్రధాన డిమాండ్లను సభ ముందు ఉంచామన్నారు. అనంతరం 35బీఎన్ఎస్ఎస్ (41ఏ సీఆర్‌పీసీ) ఉద్యమ కమిటీని ఏర్పాటు చేసుకోగా కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా తాళ్లూరి దిలీప్ చౌదరి, గౌర సలహాదారులుగా బిచ్చల తిరుమలరావు, దిశాల కృష్ణారావు, కమిటీ సభ్యులుగా పసుపులేటి శ్రీనివాసరావు, రావుల వెంకట్, మాల్యూర్, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులుగా కొనసాగుతారని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు, మాజీ బార్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు, హైకోర్టు న్యాయవాది హరిబాబు, కొత్తగూడెం బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్, పసుపులేటి శ్రీనివాస్, ఓరుగంటి శేషగిరిరావు, పులిపాటి శ్రీనివాస్, వివిధ జిల్లాల బార్ అధ్యక్షులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

కూసుమంచి: కూసుమంచిలో సీఐటీయూ మండల ఐదవ మహాసభను శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి ముదాం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పడిశాల శేషయ్య, మేడికొండ నాగేశ్వరరావు, వెంకటటేశ్వరరావు, రమణారెడ్డి, పుల్లయ్య, పందిరి శ్రీను, హుస్సేన్, కృష్ణ, ఉపేంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

విశ్వాసానికి ప్రతీక కరుణగిరి దివ్య క్షేత్రం



ప్రసంగిస్తున్న విశ్రాంత బిషప్ మైపాన్‌పాల్

ఖమ్మంరూరల్: భక్తులందరి బలమైన విశ్వాసానికి ప్రతీక కరుణగిరి దివ్య క్షేత్రం అని విశ్రాంత బిషప్ మైపాన్‌పాల్ అన్నారు. కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల్లో భాగంగా శనివారం జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని సమస్యలకు, అనారోగ్యాలకు, పేదరికానికి సమస్త రుగ్మతలకు కారణం పాప జీవితం అని, దాన్ని ఏసు రక్తంతో కడుగుకొని మంచి నడవడిక, జీవితం, పుణ్యజీవితం అలవర్చుకోవాలని ఉద్బోధించారు. ఈకార్యక్రమంలో బిషప్ సగిలి ప్రకాష్, ఫాదర్ మాధ్యూవరప్రసాద్‌రాజు, వికార్, శౌరీ, సురేపల్లి ఐజాక్, జోర్నస్, విజయ్ సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జలబిందెల ప్రదర్శన

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని శ్రీకంఠమహేశ్వరస్వామి దేవా లయం వార్షికోత్సవం సందర్భంగా భక్తులు గ్రామంలో జలబిందెల ప్రదర్శన నిర్వహించారు. దేవాలయంలో సురమాంబ దేవి, ఎల్లమ్మ తల్లి, మైసమ్మ తల్లి దేవాలయాల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా గౌడ సంఘం పెద్దలు, మహిళలు జలబిందెల కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. భక్తులు బోనాలు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కంఠమహేశ్వరస్వామి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.

నివాళి..

ఖమ్మం మామిళ్లగూడెం: ఎస్సీ వర్గీకరణ పోరులో మార్చి ఒకటవ తేదీన వీరమరణం పొందిన మాదిగ మృతవీరులకు శనివారం ఖమ్మంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యాన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ నేడు చట్టం అయ్యే తరుణంలో శాస్త్రీయంగా, హేతుబద్ధంగా 58 కులాలకు న్యాయం జరగాలని కోరారు. తూరుగంటి అంజయ్య, రాము, నరసింహారావు, వీరస్వామి, వినోద్, భిక్షం, శ్రీను, రాజు, సూర్యం, చంటి, భీమయ్య, గోపి రమేష్, పాపారావు, జైపాల్, సంజీవరావు పాల్గొన్నారు.

విద్యా కమిషన్ సభ్యుడిని కలిసిన టీజేఎస్ జిల్లా నేతలు



విద్యా కమిషన్ సభ్యుడితో టీజేఎస్ జిల్లా నేతలు

ఖమ్మం మామిళ్లగూడెం: విద్యా కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరరావును టీజేఎస్ జిల్లా నేతలు శనివారం హైదరాబాద్‌లో కలిశారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ సర్దార్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి బట్టు రాజేందర్‌నాయక్ ఆధ్వర్యాన కలిసి ఖమ్మం జిల్లా విద్యాసంస్థల్లో ప్రధానంగా ఇంజనీరింగ్ కళాశాల్లో జరుగుతున్న అవకతవకలు, తదితర విషయాలపై నివేదించారు. ఖమ్మం జిల్లాలో ఒక బలమైన సామాజిక వర్గం ఇంజనీరింగ్ కళాశాలను చేత పట్టుకొని యూజీసీ నియమనిబంధనలను విరుద్ధంగా కళాశాలలను నడుపుతున్నారని, ఇందుకు సమగ్ర విచారణకు ఆదేశించి, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కమిటీ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు బెల్లంకొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

- ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన ఖమ్మం టీజేఎస్ నేతలు టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాంను టీజేఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత నెల 21న టీజేఎస్ ఖమ్మం జిల్లా జనరల్ బాడీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సర్దార్ హుస్సేన్, భట్టు రాజేందర్ నాయక్‌లు వివరించారు. పార్టీని జిల్లాలో విస్తరింపజేసి పార్టీ అభివృద్ధికి పాటుపడవలసిందిగా కోదండరామ్ కోరారు. వారి వెంట టౌన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెల్లంకొండ నాగేశ్వరరావు, షేక్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

'టైనిటాట్స్' సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మేయర్ నీరజ, తదితరులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని టైనిటాట్స్ పాఠశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను శనివారం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేయర్ పునుకొల్లు నీరజ, డీఈఓ సోమశేఖరశర్మ, ప్రైవేట్ పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు, హైకోర్టు న్యాయవాది మహ్మద్ అసద్, ఎంపీజే జిల్లా అధ్యక్షుడు ఖాసీం, కార్పొరేటర్ విజయవెంకటరమణలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రోత్సహిస్తూ ముందుకు సాగడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శెట్టి భాస్కర్ మాట్లాడగా.. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల సంఘం నాయకులు నాసరయ్య, అశోక్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, శశిధర్ రెడ్డి, పీడీ మాధవి, అనంతరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'గీతాంజలి' వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో డీఈఓ, టీవీ తదితరులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని గీతాంజలి పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఈఓ ఈ.సోమశేఖరశర్మ, ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, ప్రైవేట్ పాఠశాల సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు మాట్లాడుతూ.. గత 22 ఏళ్లుగా విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ్ పాల్గొన్నారు.

'శ్రీచైతన్య గ్లోబల్ విస్తా' వార్షికోత్సవం..



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థల యాజమాన్యం

ఖమ్మం అర్బన్: నగరంలోని రుద్రమకోట రోడ్డులో ఉన్న శ్రీచైతన్య గ్లోబల్ విస్తా పాఠశాల మొదటి వార్షికోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య, గీతిక, రవితేజ్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై దృష్టి సారిస్తూ భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరేలా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏజీఎం చేతన్ మాదూర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాళ్లు జయసుధ, టీఎల్ఎన్ శర్మ, నాగప్రవీణ, ఏడుకొండలు, మురళీమోహన్, విజయకుమార్, నీరజ, ఇస్మాయిల్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'స్మార్ట్‌కిడ్జ్' విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: ఇటీవల సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యాన ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇంగ్లిష్ ఒలంపియాడ్ టెస్ట్‌లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, మెడల్స్ అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

'ఎస్‌బీఐటీ'కి తృతీయ బహుమతి

ఖమ్మంసహకారనగర్: జాతీయస్థాయి ఇన్నోవేషన్ చాలెంజ్ – భారతదేశం 2047 అనే పేరుతో గత నెల 27న జైపూర్‌లో నిర్వహించిన పోటీలో తమ కళాశాల విద్యార్థులు తృతీయ బహుమతి సాధించినట్లు ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ విద్యార్థులను అభినందించి మెమెంటోలతో సత్కరించారన్నారు. కార్యక్రమంలో కళాశాల బాధ్యులు జి.ధాత్రి, గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఏవీవీ శివప్రసాద్, రవీంద్ర బాబు, ఎన్.శ్రీనివాసరావు, ఇన్నోవేషన్ సెల్ బాధ్యులు కే.స్ఫూర్తి, అశ్విని, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చీకటిని పారదోలే శక్తి చదువుకే ఉంది..

ఖమ్మం సహకారనగర్: చీకటిని పారదోలే శక్తి చదువుకు మాత్రమే ఉంటుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, కవి, రచయిత అట్లూరి వెంకటరమణ అన్నారు. శనివారం నగరంలోని మోమినాన్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన వ్యక్తిత్వ వికాస సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులలోని అంతర్గత శక్తే నిరంతరం నడిపించే ఇంధనమని ఆ శక్తిని నమ్ముకున్న వారే విజేతలవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జానకీ, ఉపాధ్యాయులు షఫీ, స్వరూపరాణి, రాధ, శ్రీలత, సువర్ణలక్ష్మి, నరేంద్ర చౌదరి, సురేష్, జానిమియా తదితరులు పాల్గొన్నారు.

'సర్వజ్ఞ'లో ఫేర్‌వెల్ డే..



ఫేర్‌వెల్ డే కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్లు నాగేంద్రకుమార్, నీలిమ తదితరులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని సర్వజ్ఞ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు శనివారం రాత్రి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్‌వీ నాగేంద్రకుమార్, నీలిమలు మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలన్నారు.

ఎస్సెస్సీ విద్యార్థులకు వీడ్కోలు

రఘునాథపాలెం/నేలకొండపల్లి: రఘునాథపాలెం మండలంలోని చింతగుర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో, నేలకొండపల్లి మండలం రాయగూడెం ప్రభుత్వ ఉన్న పాఠశాలలో శనివారం ఫేర్‌వెల్ డే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతగుర్తి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్ సుదగాని ఉమాదేవి, హెచ్‌ఎం శంకర్‌లు మాట్లాడగా, రాయగూడెం పాఠశాలలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు బోయిన వేణు, హెచ్‌ఎం బండారుపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించేలా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు శ్రమించాలని, ప్రభుత్వం అందించే ప్రోత్సాహాలతో భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు నాగార్జున్, పురుషోత్తమ్, సత్యనారాయణ, పుల్లయ్య, రిటైర్డయిన ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.